# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 5, సంచిక 11 | అక్టోబర్, 2025 | పుటలు 24


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2-3 | సమాజ వార్తవాహిని |
| 4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6-8 | ఆలంబన క్షేత్రం |
| 9 | ఏ.ఐ.ఎస్.కే.ఏ. |
| 10 | తెలంగాణ |
| 10 | ఆంధ్ర ప్రదేశ్ |
| 11 | పశ్చిమ బెంగాల్ |
| 12 | కలం స్నేహితులు |
| 13 | వివాహ వేదిక |
| 14 | ఆరోగ్యమస్తు |
| 14 | వ్యవస్థాపక సీమ |
| 14-15 | ప్రతిభాస్థలి |
| 16 | మన సంపదలు |
| 16-18 | ఐక్యవేదిక విశేషాలు |
| 19-24 | కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ |





## A Few Disclaimers

This newsletter is published by Sistakaranam Ikya Vedika digital team, a voluntary group from the Sistakaranam Community. Being published by a voluntary group, it has no affiliation to any other association and, in fact, attempts to bring you updates from all associations & groups of our community.

One aspect about this newsletter, which we are still figuring out, is the statutory need for registering it. Our initial assessment is that this newsletter may not need any registration, mainly due to 4 reasons: (1) It's a digital magazine, for which currently no government regulations exist, (2) It's not a printed magazine, which requires approval of RNI (Registrar of Newspapers for India) , (3) It's not a commercial venture, but a collaborative voluntary effort from members of our community and (4) It's for private circulation only, meaning that it is meant only for members of the Sistakaranam community. However, we are open for advice in this matter, and reiterate that we shall abide by any statutory requirements, once the same is clear.

As for the content in the newsletter, including advertisements, it is all sourced either through contributions from members of the community, or from resources that are in the public domain, including news media and social media (such as Facebook & WhatsApp), without any financial consideration to anyone. If you have any reservations about the content, please reach out to Ikya Vedika digital team (details in the last page).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## ఉపాధ్యాయ దినోత్సవంలో శిష్టకరణములు




1) 5-9-2025 నాడు విజయవాడ లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో, గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతులమీదుగా 2025 సంవత్సరానికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు అందుకున్న శ్రీమతి బూరవిల్లి విజయభారతి, హెడ్ మాస్టర్, గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ గర్ల్స్ హై స్కూల్, నెలబొంతు, మెలియపుట్టి మండలం, శ్రీకాకుళం జిల్లా లో పనిచేస్తున్నారు.

తండ్రి గారు శ్రీ బూరవిల్లి త్రినాథ రావు డిప్యూటీ కలెక్టర్ గా పనిచేశారు. అమ్మగారు శ్రీమతి బూరవిల్లి అమ్మడమ్మ, భర్త శ్రీ కుప్పిలి వెంకటేశ్వర రావు అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. మామయ్య శ్రీ కుప్పిలి స్వామి బాబు, ఇంజనీరింగ్ సూపర్వైజర్, పంచాయతీరాజ్, అరికతోట , విజయనగరం, మరియు అత్తయ్య గారు శ్రీమతి కుప్పిలి గుణవతి.

23 సంవత్సరాలపాటు విద్యా రంగంలో అహర్నిశలు కృషి చేస్తూ, గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కాకుండా, విద్యార్థుల ప్రమాణాలను పెంచడం, తల్లిదండ్రుల అవగాహన పెంపు, పాఠశాల వసతుల అభివృద్ధి, డ్రాప్‌అవుట్ విద్యార్థుల పునఃప్రవేశం, బాలికల విద్యా ప్రోత్సాహం వంటి అనేక రంగాల్లో విజయభారతి గారి సేవలు అప్రతిహతంగా నిలిచాయి.

సృజనాత్మక బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తి కలిగించడంలో విజయభారతి గారి పాత్ర ప్రశంసనీయం. విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా స్వయంగా రూపొందించిన ఇంటరాక్టివ్ మోడల్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. అంతేకాక, NIDM (National Institute of Disaster Management) నిర్వహించిన“Child Protection & Child Rights in Disasters and Emergencies” శిక్షణలోపాల్గొని విద్యార్థుల భద్రత, బాలల హక్కులు, విపత్తు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ పొంది పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ హిత దృక్పథంతో కూడా పాఠశాలలో పచ్చదనం-శుభ్రత కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులలో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కలిగించారు.

అదే విధంగా, Eco-Bite ప్రాజెక్ట్ ద్వారా బహుళ ధాన్యాలతో తయారుచేసిన తినదగిన స్పూన్లు, కప్పులు రూపొందించి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషించారు. గత సంవత్సరం గౌరవ సెంట్రల్ మినిస్టర్ శ్రీ కింజరాపు రామ్మోహన నాయుడు గారి చేతులమీదుగా శ్రీకాకుళం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారుఈ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు విజయభారతి గారి విద్యా ప్రస్థానంలో ఒక ప్రతిష్ఠాత్మక ఘట్టం. ఆమె కృషి, అంకితభావం, సృజనాత్మక ఆలోచనలు గిరిజన విద్యార్థుల భవిష్యత్తును మార్చడమే జిల్లాకు గర్వకారణంగా నిలిచాయి. వీరికి అభినందనలు.



2) పార్వతీపురం మన్యం జిల్లా లోని కొమరాడ మండలం లో దగ్గి ఎంపీపీ ఎలిమెంటరీ స్కూలు లో ప్రధానోపాధ్యాయులు పి వి జి రాజు గారిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేశారు.



3) విజయనగరం జిల్లాలో గుర్ల మండలం, ఆనందపురం గ్రామం లో మోడల్ ప్రైమరీ స్కూల్ నుండి ఉత్తమ ఉపాధ్యాయుడి గా ఎంపిక కాబడ్డారు మన శిష్టకరణం ఉపాధ్యాయులు శ్రీ గొడబ కోటేశ్వరరావు.




4) మణిపాత్రుని నాగేశ్వరరావు గారికి మానవతా విలువలను ప్రచారం చేస్తున్న మానవతా సంస్థ తరపున ఘన సన్మానం అందించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు, చిత్రకారులు, తబలా వాద్యకారులు, సినిమా కళాదర్శకులుగా విశిష్ట సేవలందించిన మణిపాత్రుని గారిని, శ్రీకాకుళం పట్టణంలోని హరికృష్ణ జ్యువెలరీ షాపులో ఆదివారం సాయంత్రం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ—మానవతా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు విశ్వవ్యాప్తం కావాలని, మానవతా విలువలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఇదివరకు తనకు అందిన 978వ సన్మానమని తెలిపారు.

5) కోటబొమ్మాళి జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్ మాస్టర్ గా పనిచేస్తున్న మన శిష్ట కరణం ప్రముఖులు శ్రీ డబ్బీరు గోవిందరావు మాస్టర్ గారు కోటబొమ్మాళి మండల విద్యాశాఖాధికారి 2 (MEO -2) గా అదనపు బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా అభినందనలు.

6) చీపురుపల్లి ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి (డిప్యూటీ ఎం పి డి ఓ) అయిన మన శిష్ట కరణం ప్రముఖులు శ్రీ ఇప్పలవలస సురేష్ గారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎం పి డి ఓ) గా పదోన్నతి పొంది విజయనగరం జిల్లాకు కేటాయించినందుకు అభినందనలు.




7) పార్వతీపురం మన్యం జిల్లా, కొమరాడ మండలం, దగ్గి ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విశిష్ట సేవలందిస్తూ, విద్యార్థులకే కాకుండా వారి తల్లితండ్రుల అభిమానాన్ని పొందిన శ్రీ పట్నాయికుని వెంకట గుణ రత్నాకర రాజు గారు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సంధర్భంగా అభినందనలు. వీరు ప్రముఖ శిష్టకరణ నాయకులు, సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ సభ్యులు అయిన శ్రీ పోలాకి అప్పారావు గారి చిన్న అల్లుడు.






8) విజయనగరం జిల్లా కె.కొల్లాం పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ కరకవలస ఉమామహేశ్వర రావు గారు, 8 సంవత్సరాల క్రితం అనగా 2017 సంవత్సరంలో State Best Teacher Award అందుకున్నందుకు అభినందనలు.




9) విజయనగరం జిల్లా తివ్వలవలస జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పట్నాయకుని వెంకట సింహాచలం (PVS Chalam) గారిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేశారు. వీరికి అభినందనలు.

10) విజయనగరం పట్టణంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించిన మన శిష్టకరణం ప్రముఖులు, విద్యా సంస్థల యజమాని శ్రీ మురహరి రావు సింహగిరి పట్నాయక్ గారు, పుర ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులను సత్కరించారు. వీరిలో మన శిష్టకరణం ప్రముఖులు




.......... Continued

# సమాజ వార్తవాహిని

## ఉపాధ్యాయ దినోత్సవంలో శిష్టకరణములు

కూడా ఉన్నారు. వీరికి అభినందనలు.

11) ఉపాధ్యాయిని శ్రీమతి డబ్బీరు గాయత్రి గారికి గురుపూజోత్సవ పురస్కారం ప్రదానం జరిగింది. వీరికి అభినందనలు. — దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ.


ఇన్నర్ వ్యూ

డబ్బీరు గాయత్రికి గురుపూజోత్సవ పురస్కారం

12) నాయకులు, కార్పొరేటర్, KSR చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖభ్రత బాగ్చి మరియు 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజగండ్ల శ్రీనుబాబు గారి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుని పురస్కారం మిస్సెస్ A.V.N. కాలేజ్ తెలుగు అధ్యాపకురాలు, కవిత్రి, రచయిత డబ్బీరు గాయత్రి గారికి ప్రశంసా పత్రం, మెడల్, సాలువాతో సత్కరించడం జరిగింది.

13) 5-9-2025 నాడు కాకినాడలోని J N T U ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో, Head of the Department, ECE-గా పనిచేస్తున్న మన శిష్టకరణం విద్యావేత్త శ్రీమతి బలివాడ లీలాకుమారి గారిని సిబ్బంది ఘనంగా సన్మానించారు. వీరికి అభినందనలు.





## తెలుగుభాషా దినోత్సవంలో శిష్టకరణములు

1) ఆగస్ట్ 29వ తేదీన తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో గౌ. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పార్వతీపురానికి చెందిన కవి, రచయిత పక్కి రవీంద్రనాథ్ ను ఘనంగా సత్కరించారు.



2) 29-8-2025 నాడు శ్రీకాకుళం జిల్లా నరసన్న పేట పట్టణం లో రచయితల వేదిక, నరసన్నపేట వారి ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం సభలో మన శిష్ట కరణం ప్రముఖులు, సీనియర్ జర్నలిస్ట్ అయిన శ్రీ సదాశివుని కృష్ణ గారిని ఘనం గా సత్కరించారు.




## రాజకీయ రంగంలో శిష్టకరణాలు

1) గౌరవ శాసన సభ్యులు శ్రీ గొండు శంకర్ గారితో మాటామంతీ ముచ్చట్లు, మన శిష్టకరణం సంగతులు మాట్లాడుతూ —బలివాడ సత్యారావు.



2) అమ్మవారి కరుణా కటాక్షాలతో, గౌ. శ్రీ కొల్లు రవీంద్ర మంత్రి వర్యులు వారి ఔదార్యంతో, కుల బంధువుల ప్రేమానురాగాలు వెరసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం 63/79 అధ్యక్షులు వారు బెజవాడ కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ సభ్యులలో ఒకరుగా బందరు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం కోసం నామినేట్ అయ్యారు. దసరా పండుగ పర్వదినం సందర్భంగా, దేవి నవరాత్రులలో జయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గ అమ్మవారి పాదాల చెంత, తోటి ఉత్సవ కమిటీ సభ్యులతో మన అధ్యక్షులు అక్కుమహంతి రాజా పాల్గొన్నారు.





3) GST ర్యాలీకి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి వర్యులు జితేంద్ర సింగ్ రాణి గారు హాజరయ్యారు. వారితో ర్యాలీలో శ్రీమతి కోరాడ పావని విశాఖపట్నం నుండి పాల్గొన్నారు.

4) సినిమా, ఫోటోగ్రాఫీ మరియు పర్యాటక శాఖ మంత్రి వర్యులు శ్రీ కందుల దుర్గేష్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం వైస్ ప్రెసిడెంట్ వీనం రామచంద్ర, తూర్పుగోదావరి జిల్లా.



5) వెల్లంకి విలేజ్ క్లినిక్‌లో స్వస్త నారి సశక్త్ పరివార్ అభియాన్ (మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరం) — ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా, 24-9-2025 బుధవారం ఉదయం, బీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలోని వెల్లంకి గ్రామంలో నిర్వహించబడింది. గ్రామ పంచాయతీలో మహిళలందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, బీజేపీ విశాఖ జిల్లా



కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, మరియు కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

6) వైయస్సార్సీపి భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన గౌరవనీయులు శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్. వైయస్సార్సీపి అధ్యక్షులు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గం కోసం కొత్త కమిటీ సంస్థాపించ బడింది, ఆమెను భీమిలి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా నియమించారు. ఆమె భవిష్యత్తులో రాజకీయంగా ఎదగాలని మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము.




7) డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం బ్రాహ్మణ వీధిలో జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ మంత్రివర్యులు, పొలిటికల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ శ్రీ వేలంపల్లి శీనన్నుతో కంటీమహంతి శివకుమార్ పట్నాయక్ పాల్గొనారు.

# కీర్తి కిరీటాలు

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్స్



MAD MILLION DAY --

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్స్ స్వీకరిస్తున్న LIC ఏజెంట్ మిత్రులు.

గాజువాక కు చెందిన శ్రీ కూర్మారావు సర్టిఫికెట్ అందుకుంటున్నందుకు అభినందనలు.

## డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ కు ఎన్నిక



కూర్మన్నపాలెం శిష్టకరణ సంఘం & సీతమ్మ ధార శిష్ట కరణ సంఘం లైఫ్ మెంబెర్ మరియు గాజువాక శిష్ట కరణ సంఘం వైస్ ప్రెసిడెంట్ అయిన శ్రీ మంత్రి సత్యారావు గాజువాక డాక్ మెంట్ రైటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నికయిన సందర్భంగా అభినందనలు.



అనకాపల్లి జిల్లా, సబ్బవరం లోని శ్రీ దుర్గమాంబా దస్తావేజులేఖర్ల సంక్షేమ సంఘానికి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా నియమింపబడిన మన శిష్టకరణం ప్రముఖులు శ్రీ శేఖర మంత్రి శ్రీనివాస్ పట్నాయక్ కి అభినందనలు.

## తిరుమలరావు పాటకు గజల్ శ్రీనివాస్ ప్రశంసలు





శ్రీకాకుళం జిల్లా, జి.సిగడాం మండలం, పాలఖండ్యాం ఎంపిపి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కుదమ తిరుమలరావు గారు, గురజాడ జయంతి సందర్భంగా శ్రీకాకుళం గురజాడ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గురజాడ గీతాన్ని ఆలపించారు. వేదికపై ముఖ్య అతిథిగా ఉన్న గిన్నిస్ బుక్ రికార్డు విజేత డా. గజల్ శ్రీనివాస్ గారు ఆయన గాత్రాన్ని, రచనను ప్రశంసిస్తూ వేదికపైకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి, విశ్వసాహితీ కళా వేదిక, ఆంధ్ర సారస్వత పరిషత్ అంతర్జాతీయ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. నవయువ కవితా సమ్మేళన వేదికపై తిరుమలరావు గారు ప్రశంసలు పొందారు. ఈ వేడుకలో డా. గజల్ శ్రీనివాస్, డా. కె. రెమి రజని (డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి), ఆచార్య కె.వి.జి.డి. బాలాజీ (ట్రిపుల్ ఐటీ డైరెక్టర్), జి.వి. స్వామినాయుడు (గురజాడ విద్యాసంస్థల అధ్యక్షులు) తదితరులు పాల్గొన్నారు.

## చక్రపాణికి గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు






హైదరాబాద్‌లోని బేగంపేటలోని కంట్రీ క్లబ్‌లో ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డ్స్ - 2025లో శ్రీ డొంకాడ చక్రపాణిని బిజినెస్ అంత్రప్రెన్యూర్ అవార్డీ గా సత్కరించారు.

## ప్రశంసలనందుకున్న చి. జష్మిత నృత్యప్రదర్శన





12- 9- 2025 నుండి తిరుపతి పట్టణం లో శ్రీ కృష్ణ దేవరాయ కళాదర్బార్ లో టి టీ డి వారి సౌజన్యం తో జరిగిన 35వ వార్షిక నృత్య కళ ఉత్సవాలు లో పాల్గొని చక్కని నృత్యప్రదర్శన చేసి ఆహూతుల ప్రశంసలనందుకున్న మన శిష్ట కరణం యువకళాకారిణి చి. డబ్బీరు జష్మిత (ఆముదాలవలస కు చెందిన శ్రీ డబ్బీరు రామకృష్ణ అమ్మాయి). వీరికి అభినందనలు.

## బాసంగి సురేష్ నటించిన మధురం






బాసంగి సురేష్, సునితా మనోహర్ నటించిన మధురం షార్ట్ ఫిల్మ్ ఎస్ 4 జె ఛానెల్ లో విడుదలైంది. కరకవలస జయశ్రీ నిర్మించిన మధురం చిత్రానికి కె కె కార్తీక్ కుమార్ దర్శకత్వం వహించారు.

సినీ దర్శకులు రేలంగి నరసింహారావు ఈ చిత్రాన్ని చూసి టీం ని అభినందించారు. పిల్లలు తల్లి దండ్రుల పట్ల బాధ్యత వహించాలని, కష్ట సుఖాల్లో భార్యాభర్తలు ఒకరికొకరు తోడుగా ఉండాలని గుర్తుచేసే ఈ చిత్రం లోని ప్రధాన పాత్రల్లో బాసంగి సురేష్, సునితా మనోహర్ బాగా నటించారని, ఫోటోగ్రఫి, సంభాషణాలు, దర్శకత్వం బాగున్నాయని ప్రశంసించారు.

అందరూ ఈ చిత్రాన్ని చూసి ప్రోత్సహించాలని మధురం చిత్ర బృందం కోరుతున్నారు

https://youtu.be/a3l549KQtDo?si=77doYGaXDZpQQtpO

## శ్రీ కొండవలస నరేష్ కుమార్ కి కీర్తి చక్ర పురస్కారం

శ్రీకాకుళం వాస్తవ్యులు, శిష్ట కరణం ప్రముఖులు, ఇంటర్మీడియట్ అండ్ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్ గా పనిచేస్తున్న శ్రీ కొండవలస నరేష్ కుమార్ కి గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ మరియు ఆర్యనీ సకల కళావేదిక వారి జాతీయ స్థాయి కీర్తి చక్ర 2025 పురస్కారం ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతి లో జరిగిన ఒక కార్యక్రమం లో ప్రదానం చేశారు. వీరికి అభినందనలు.

# సంపాదకీయం

## ధ్యాన నామ జపం ...మార్చు జీవిత గమనం

సమస్త శిష్టకరణ బంధుజనులకు "లేఖ" హృదయపూర్వక నమస్సుమాంజలి.

ఈ సారి ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాల్లో మనవారి విజయకేతనం పలు చోట్ల స్పష్టముగా కనిపించింది.

పలు రంగాల్లో మన వాళ్ళు ఉండడమే కాకుండా, అవార్డులు అందుకోవటం ఒక సంతోషకరమైన విషయం. మొదటి నుంచి మనకులం వారు పనిమంతులుగా పేరుంది సమాజంలో. ఇపుడు స్పష్టంగా గుర్తింపు అన్నిచోట్ల లభిస్తుంది.

మేము క్రోడీకరించిన దాంట్లో దాదాపు 13 వరకు ఉన్నాయి ఇంకా చాలా ఉంటాయి చాలామందికి గుర్తింపు వచ్చి ఉంటాయని ఆశిస్తున్నాను. మిస్ అయిన వారు మాకు దయచేసి పంపగలరు. శిష్టకరణ లోకంలో మన గురించి నీ గురించి అందరికీ తెలుస్తుంది.. ఇది ఇంకొకరికి ప్రోత్సాహకరంగా ఉత్తేజ కరంగా వాళ్ల ముందుకు రావడానికి ఉంటుంది.

దైవ నామ జపం నీ రాతను మార్చగలదు.............!!

రైతు విత్తనాలను భూమిలో నాటినపుడు అవి నేలలో సరిగ్గా పడినా,తలక్రిందులుగా పడినా పైకే మొలుస్తాయి.

అలాగే,భగవన్నామాన్ని ఏవిధంగా జపించినా సత్ఫలితం తప్పక లభిస్తుంది. మంత్రజపం ద్వారా అన్ని అవరోధాలు తొలగిపోతాయి.

అయితే కర్మ అనేది ఉంది కాబట్టే కర్మ భూమిపైన జన్మించాము, భగవంతుడు ఎవరి కర్మను వారి చేతనే రాయిస్తారు, కారణం ఆత్మ వేరు పరమాత్మ వేరు కాదు దేహంతో ఉన్నంత వరకే జీవికి స్వార్థం, ఆశ, భయం, ప్రేమ ఇలాంటి లక్షణాలు ఉంటుంది.

ఆత్మ వివేకం కలిగినది..మనలో పంచ భూతాలు ఉంటాయి, నిద్రావస్థలో దేహానికి ఒక్క భూతం మటుకే కావలాగా ఉంటుంది మిగిలిన నాలుగు భూతాలలో ఒకటి మన పాప పుణ్యాలకు పద్దు రాస్తుంది..

అదే "చిత్రగుప్తుడు " చిత్ర మైన ఆత్మ గుప్తంగా దాగి ఉండి పాప పుణ్యాలు లెక్క రాస్తుంది..

మిగిలిన మూడు భూతాలు మన ఆలోచన బట్టి ఎక్కువగా ఏది తెలుస్తుంటామో దాన్ని చూస్తుంది..

నిద్రలో వెంటనే లేవగానే కాసేపు ఎక్కడ ఉన్నాము ఎటువైపు ఉన్నాము అర్థం కాదు కారణం మిగిలిన భూతాలు దేహంలోకి చేరక మనకు పూర్తి స్పృహ వస్తుంది.. అందుకే వెంటనే లేచి వెళ్లకూడదు రెండు నిముషాలు ఆగి పడక దిగాలు లేకుంటే ఒక్కోసారి కాస్త అనారోగ్యంతో ఉన్నవారికి ప్రాణం పోయే ప్రమాదం కూడా జరుగుతుంది.

ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారు అధికంగా ధ్యానం నామ జపం చేసే వాళ్ళు స్వప్నంలో పుణ్యక్షేత్రాలు, దైవ దర్శనం పొందడానికి కారణం ఇదే ఎక్కువగా వాళ్ళు తలచే దైవాన్ని క్షేత్రాన్ని దర్శిస్తూ ఉంటారు...

ఆస్ట్రోల్ జర్నీ స్వప్నం తోనే మొదలై తర్వాత ఎరుకలో చేసే ధ్యానంలో లో కూడా అది సాధ్యం అవుతుంది...

దేహాన్ని విడిచిన జీవుడు తిరిగి పరమాత్మ లో చేరలేక అధికంగా రోధిస్తారు విలువైన మానవ జీవితాన్ని పాప కర్మల ద్వారా వృధా చేసుకున్నందుకు బాధ పడతాడు. అయితే ఆ కర్మమలలో పుణ్యం దైవ కార్యాలు, కూడా చేసుకొని ఉంటే మళ్ళీ మానవ జన్మ లభిస్తుంది.

దీపావళి శుభాకాంక్షలతో....

*- జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

# ముఖాముఖీ

## ఒక విద్యావేత్త, రచయిత, గురువు, ప్రేరేపికురాలు, వక్త.....



***"నేను ఉదాహరణ ద్వారా నాయకత్వం వహించడాన్ని నమ్ముతాను" అని ఆమె చేసిన ప్రకటనతో మా ఇంటర్వ్యూ ప్రారంభమైంది. ఇది ఆర్థిక శాస్త్రానికి ప్రధాన సంస్థ అయిన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేసిన ప్రకటన. ఆమె ఒక విద్యావేత్త, రచయిత్రి, గురువు, ప్రేరేపకురాలు, వక్త మరియు TEDx స్పీకర్. బోధనా సోదరులు మరియు ఆసక్తిగల పాఠకులలో ఆమెను సులభంగా గుర్తించవచ్చు. శ్రీమతి మంత్రి కళ్యాణి పట్నాయక్ తన జీవితంలో ఏమి కలిగి ఉన్నారో మనం పరిశీలిద్దాం.***

***మేడమ్, దయచేసి మీ కెరీర్ గురించి చెప్పండి.***

మా కుటుంబంలో మా నాన్నగారు మొదటి IRAS (ఇండియన్ రైల్వే అకౌంట్స్ సర్వీస్) అయ్యారు. మా కుటుంబం విద్య మరియు నైపుణ్యంపై దృష్టి పెట్టడం లక్ష్యంగా పెట్టుకుంది. నేను విద్యలో మాస్టర్స్ పూర్తి చేసాను మరియు బోధనలో రాణించాలని ఎంచుకున్నాను. నేను వివిధ బోర్డులలో మరియు వివిధ రకాల పాఠశాలల్లో పాన్ ఇండియాను బోధిస్తున్నాను. ప్రస్తుతం, నేను ముంబైలోని హిరానందని ఫౌండేషన్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ మరియు స్కూల్ హెడ్‌గా పనిచేస్తున్నాను. విద్యకు సంబంధించిన విషయాలపై నేను వ్యాసాలు రాశాను, అవి పుస్తకాలు మరియు మ్యాగజైన్‌లలో ప్రచురించబడ్డాయి. విద్య మరియు సామాజిక అభ్యున్నతిని పెంపొందించే ఒక NGO సలహా బోర్డులో నేను ఉన్నాను. విద్యా రంగంలో నా 4 దశాబ్దాల ప్రయాణం ఉపాధ్యాయుల నాయకత్వం, మార్గదర్శకత్వం, ప్రేరణపై సునంపన్నం మరియు ప్రభావం చూపింది.

నా ఇతర అర్హతలు 1) క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా ద్వారా NABET అసెస్సర్స్ కోర్సులో అర్హత సాధించడం. 2) IB (ఇంటర్నేషనల్ బాకలారియేట్) అడ్మినిస్ట్రేటర్ అర్హత సాధించడం. 3) IB ఎగ్జామినర్ అర్హత సాధించడం. 4) IIM కోల్‌కతాలో నాయకత్వ శిక్షణ 5) స్కూల్ కౌన్సెలింగ్ & గైడెన్స్ కోసం సర్టిఫైడ్.

అనేక కార్యక్రమాలకు నాయకత్వం వహించి వాటిని ప్రారంభించాను, వాటిలో నాకు అత్యంత ఇష్టమైనవి క్రియేటివ్ రైటింగ్ మరియు రీడింగ్ క్లబ్‌లు. ఇష్టమైనవి TEDx మరియు HFS MUN, ఇవి ప్రత్యేకంగా నిర్వహించబడతాయి మరియు ప్రతి సంవత్సరం వేర్వేరు తరగతులలో నిర్వహించబడతాయి. యువ విద్యార్థులలో అంతర్జాతీయ సమస్యల గురించి అవగాహన పెంచడం మరియు ప్రపంచవ్యాప్తంగా సామాజిక, రాజకీయ, మానవతా మరియు ఆర్థిక సంక్షోభాలను పరిష్కరించడంలో పాల్గొనగల బాధ్యతాయుతమైన భవిష్యత్ నాయకులను అభివృద్ధి చేయడం అనే దాని అసలు లక్ష్యాన్ని కొనసాగించడానికి HFSMUN ప్రయత్నిస్తుంది.

ఒక భారతీయ పౌర సేవకుడి కుమార్తెగా మరియు ఫౌజీ (కల్నల్) భార్యగా, నేను భారతదేశం అంతటా వెళ్లి చివరికి ముంబైలో స్థిరపడ్డాను. నేను అన్ని ఖండాలను కూడా సందర్శించాను మరియు బోధన మరియు సంస్కృతిలో ఉత్తమ పద్ధతులను తీసుకురావచ్చు.

***మీరు పుస్తకాలు రచించారని మాకు అర్థమైంది. వాటి గురించి మాకు చెప్పగలరా?***

నేను "ది పాత్ టు లీడర్‌షిప్" అనే పుస్తకం రాశాను, అది ఒకరి అంతర్గత బలాన్ని కనుగొనేలా చేస్తుంది. నా అద్భుతమైన బోధనా వృత్తిని పొందిన నా పరిశీలనలు మరియు అభ్యాసాలను నేను పంచుకున్నాను. 8-12 సంవత్సరాల వయస్సు గల వారి కోసం ఉద్దేశించిన "నాలెడ్జ్ ట్రైల్స్" అనే మరో పుస్తకాన్ని కూడా నేను రచించాను. ఈ పుస్తకంలో భారతదేశంలోని అంతగా తెలియని అందమైన ప్రదేశాల గురించి వాస్తవాలు మరియు కల్పనలు ఉన్నాయి మరియు భారతదేశపు లెక్కలేనన్ని సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలు మరియు విలువల యొక్క గొప్ప వస్త్రాలను అన్వేషిస్తుంది. రెండు పుస్తకాలు ఇపుడు ఆన్‌లైన్ స్టోర్, అమెజాన్‌లో అందుబాటులో ఉన్నాయి.

***దయచేసి అందుకున్న అవార్డుల గురించి చెప్పండి.***

కొన్నింటిని ఉదహరించాలంటే, నేను ఇటీవల ఇండో-యూరోపియన్ ఎక్సలెన్స్ అవార్డు - లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఇన్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్‌తో సత్కరించబడ్డాను మరియు 2024 ఉపాధ్యాయ దినోత్సవం నాడు భారతదేశ అత్యాయుధ కార్యక్రమంలో ప్రఖ్యాత శాస్త్రవేత్త పద్మ విభూషణ్ & పద్మశ్రీ డాక్టర్ రాజగోపాల చిదంబరం నుండి అత్యుత్తమ నాయకత్వం విద్యా అవార్డును అందుకున్నాను.

| | | |
|---|---|---|
| తండ్రి | : | దివంగత బలివాడ రాంనారాయణ పాత్రో |
| తల్లి | : | దివంగత వర్రి సౌభాగ్యలక్ష్మి |
| భర్త | : | మంత్రి సుధాకర్ పట్నాయక్ |
| కుమారులు | : | మంత్రి సందీప్, మంత్రి ఆదిత్య |
| కోడళ్ళు | : | కోమల్ గులాటి, స్వాతి కుమార్ |
| స్వస్థలం | : | విశాఖపట్నం |

***మన సమాజానికి మీ సందేశం***

శిష్టకరణములు ఒకరినొకరు జాగ్రత్తగా చూసుకోవాలి. మనకు హర్ ఎక్సలెన్సీ ముర్ము లాంటి నాయకులు అవసరం. స్టీఫెన్ హాకింగ్ రాసిన నాకు ఇష్టమైన కోట్‌ను ఇక్కడ ప్రస్తావిస్తున్నాను, “మీ పాదాల వద్ద కాదు, నక్షత్రాలను చూడండి.” మీరు చూసేదాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి మరియు విశ్వం ఉనికిలో ఉండటానికి కారణమేమిటో ఆశ్చర్యపోండి, ఆసక్తిగా ఉండండి.

***లేఖ గురించి మీ వ్యాఖ్యలు చెప్పండి.***

లేఖ ఒక మంచి చర్య మరియు ఎవరు ఎవరో తెలుసుకోవడంలో చరిత్రలో గొప్ప పురోగతి సాధించింది. మీ దార్శనికత మరియు లక్ష్య ప్రకటన నాకు నచ్చింది.

***పరిశోధన ఆధారిత పఠన కార్యక్రమాలకు బోధనా నాయకత్వాన్ని అందించడం, అభ్యాసానికి అనుకూలమైన సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించడం మరియు సంభావ్య ప్రమేయాన్ని ప్రోత్సహించడం ద్వారా విద్య నాణ్యతను నిరంతరం మెరుగుపరచాలనే దార్శనికత శ్రీమతి కళ్యాణి పట్నాయక్‌కు ఉంది. సార్వత్రిక విలువల అంతర్గతీకరణను ప్రేరేపించడం ద్వారా పాఠశాల పిల్లలను శక్తివంతం చేయడం, వినోదం ఇవ్వడం మరియు ఉన్నతీకరించడం వంటివి ఊహించండి. ఆమె తండ్రి GOIలో అదనపు కార్యదర్శిగా మరియు రైల్వే బోర్డులో ఉండేవారు, దీని వలన ఆయన మన కమ్యూనిటీ సభ్యులలో చాలా మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. తన శైలిలో సమాజ స్పృహ మరియు వృత్తిపరమైన నైపుణ్యం కలగలిసి ఉన్న తన అన్ని ప్రయత్నాలలో విజయం సాధించాలని లేఖ కోరుకుంటుంది.***

***--- ఇంటర్వ్యూ చేసినవారు మంత్రి నరసింహారావు***

# ఆలంబన క్షేత్రం

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లు పంపిణి

2022-2023 వ సంవత్సరంలో, విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ గారి చొరవతో, ఇండియన్, భారత్ గ్యాస్ ఏజెన్సీల ద్వారా మన ఆనందపురం మండలంలో 1600 మంది వరకు ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు మాజీ మంత్రివర్యులు అవంతి శ్రీనివాస్ గారు, బిజెపి క్యాడర్ ద్వారా ఇప్పించడం జరిగింది. అప్పట్లో మన మండలంలో మంచి పేరు వచ్చింది. మరలా ఆనందపురం మండలంలో 400 పైగా ప్రధానమంత్రి ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ నమోదు చేయించడం జరిగింది. కనెక్షన్ కావలసినవారు సెల్ 9440747181 సంప్రదించగలరు.




## ఎమర్జెన్సీ వైద్య సహాయ అభ్యర్థన

శిష్టకరణ సంఘ సభ్యులకు విజ్ఞప్తి

ధవలేశ్వరం గ్రామంలో నివసించుచున్న మన సంఘ సభ్యుడు వీనేం శివప్రకాష్ బ్రెయిన్ స్ట్రోక్ (మెదడు దాడి) వ్యాధి బారిన పడ్డాడు, అతను ప్రస్తుతం వెంటిలేటర్ పై ఉన్నాడు, స్వయంగా శ్వాశ తీసుకోడానికి ఇబ్బంది పడుచున్నాడు.

అత్యవసర వైద్యం నిమిత్తం ఇప్పటికే ₹4,00,000 ఖర్చు చేసారు, మరియు ఇప్పడు అతని ప్రాణాలు కాపాడే వైద్యం కొనసాగించడానికి ₹ 10,00,000 అవసరం అవుతుంది!

కావున మన సంఘ సభ్యులు మానవతాదృక్పధంతో అలోచించి మన సంఘ సభ్యుడు ప్రాణాలు కాపాడటానికి అతనికి మీ వంతు తోచిన ఆర్థిక సహకారం చేయవలసిందిగా మన సంఘ కమిటీ తరుపున కోరి పార్దించుచున్నాము.

ఆర్థిక సహాయం చేయితలిచిన గౌరవసభ్యులు మన సంఘ కోశాధికారి జమిలి తులసీదేవి గారి నెంబర్ 9490372482 కు ఫోన్ పే చేసి, స్క్రీన్ షాట్ వాట్సాప్ చేయగలరు.




## ప్రజ్వల్ వాణి వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఉచిత వృత్తి శిక్షణ

ప్రజ్వల్ వాణి వెల్ఫేర్ సొసైటీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు సంతోషంతో తెలియజేస్తోంది. 14 సంవత్సరాలు పైబడిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

మా సంస్థ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను శక్తివంతం చేయడానికి కట్టుబడి ఉంది. చెవిటి, అంధులు, శారీరక వైకల్యం ఉన్న విద్యార్థులను ఆహ్వానిస్తూ, అందరికీ సమాన అవకాశాలు కల్పించే విద్యా వాతావరణాన్ని అందిస్తోంది.






ఉచిత వృత్తి ప్రాధాన్య శిక్షణలో:

కంప్యూటర్ విద్య

కుట్టు విద్య

జ్యూట్ బ్యాగ్ తయారీ

డిగ్రీ స్థాయి వరకు సాధారణ విద్య

నైపుణ్యాభివృద్ధి మరియు సహ పాఠ్య కార్యక్రమాలు

మీ ప్రత్యేక బిడ్డకు ఉజ్వలమైన, స్వతంత్ర భవిష్యత్తు కోసం ముందడుగు వేయండి. అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి.

- సంప్రదించవలసిన నంబర్: 9347973327
- చిరునామా: పురందేశ్వరి కమ్యూనిటీ హాల్, జగన్నాధపురం, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.

## జి.హెచ్.ఏం.సి స్కూల్ లో పుట్టినరోజు భోజన కార్యక్రమం





శ్రీ బెహ్రా నాగభూషణ రావు, గజపతినగరం మనవరాలు చిరంజీవి సాయి తన్విక పుట్టినరోజు సందర్భంగా జి.హెచ్.ఏం.సి వారిచే నడుపబడుతున్న రామకృష్ణ యుపి స్కూల్, కూకట్ పల్లి, హైదరాబాద్ లో పేద విద్యార్థుల పిల్లలకు మనవరాలిచే భోజన కార్యక్రమాలను ఏర్పాటు చేయడమైనది.



## వృద్ధాశ్రమంలో వర్ధంతి సందర్భంగా నిత్యావసర వస్తువుల పంపిణీ

పట్నాయికుని రాజేశ్వరి వర్ధంతి సందర్భంగా, ఆయన కుమారుడు మహేష్ పట్నాయికుని, రాయగడలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు చర్మ సంరక్షణ, కేశ సంరక్షణ, ఔషధాలు తదితర కొన్ని సరుకులను పంపిణీ చేశారు.

## రాజా చే పరామర్శ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘ అధ్యక్షులు, శ్రీ అక్కుమాహంతి రాజా తూర్పు గోదావరి జిల్లా, ధవళేశ్వరం వాస్తవ్యులు శ్రీ అయ్యనమహంతి గోపాలకృష్ణ గారి ఇంటికివెల్లి వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకుంటున్న దృశ్యం.



# ఆలంబన క్షేత్రం

## పాలకొండ సంఘం ఆధ్వర్యం లో నిత్యావసర సామాగ్రి పంపిణీ

పాలకొండ శిష్టకరణ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో స్వర్గీయ శ్రీమతి కుప్పన్నగారి పద్మ గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో 17-9-2025 నాడు నిరుపేదలకు నిత్యావసర ఆహార పదార్థములు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ భాసురు శ్రీధర్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాహిణి శ్రీనివాస్, ట్రెజరర్ శ్రీ లఖనా పురం మురళి, భాసురు శివబాల, కొట్టిశ రాజశేఖర్, మండవకురిటీ కాళీ, రావుపల్లి నిరోస్, ఎస్.కె.బుజ్జి, తుంబలి వాసు తదితరులు పాల్గొన్నారు




## హైదరాబాద్ లో బాసూరి సహాయం

హైదరాబాద్, అడ్డగుట్ట వాసి అయిన శ్రీ కే. లక్ష్మణ్ తన కుల వృత్తి అయిన పెయింటింగ్ వేస్తుండగా దురదృష్టవశాత్తూ కాలు జారి పైనుండి కింద పడి నడుము తుంటి ముక్కకి బలమైన గాయము అయి దశాబ్దం కాలంగా కాలు కూడా చచ్చు పడి మంచానికే పరిమితము అయ్యాడు. సమాజ దయా దాక్షిణ్యము తో తన కుటుంబ జీవనం బార్య, ఇద్దరు ఆడపిల్లలతో జీవనం సాగిస్తున్నారు. ఈ తరుణములో మాతృభూమి సేవా సంస్థ ను ఆశ్రయించగా ఆ సంస్థ వారు మానవతా దృశ్పదముతో ఒక నెలకి అవసరమైన నిత్యావసర సరుకులు వారికి అందజేశారు. నేను కూడా ఈ సమాచారము గ్రూప్ లో పెట్టగానే మన శిష్ట కరణ బందువు ఒకామె స్పందించి హైదరాబాద్ లో ఉన్న నాకు ఫోన్ చేసి నేను నా సహాయం అందజేస్తాను అని చెప్పగా హైదరాబాద్ లో ఉన్న వారి ఆఫీసు బాయ్ ద్వారా ఒక రైస్ బ్యాగ్, oil packet, గోధుమ పిండి ప్యాకెట్, కంది పప్పు అందజేశారు.. నేను కూడా నా వంతు సహాయంగా తోచినంత కొంత ధన సహాయం చేయడం జరిగినది.. ఈ కార్యక్రమములో నాతో హైదరాబాద్ శిష్ట కరణ నాయకులు శ్రీ దశమంత్రి నరేష్ గారు కూడా పాల్గొన్నారు. సహాయం చేసిన వారికి సదరు బాధితుడు అందరికీ ధన్యవాదములు తెలియజేశారు.మానవ సేవయే మాధవ సేవ.



- భాసురి శ్రీనివాస రావు

## మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ చే అగ్నిప్రమాద బాధితులకు సహాయం

విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ అనే సంస్థ అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో, గంట్యాడ మండలం,రే గుబిల్లి అనే గ్రామంలో, బీసీ కాలనీలో నిరుపేదలైన ఇద్దరి వృద్ధ మహిళల యొక్క పూరి గుడిసెలు కాలిపోవడం జరిగింది. దీనివలన వాళ్ల కుటుంబం పూర్తిగా కట్టుబట్టలతో రోడ్డున పడడంతో, ఆ గ్రామంలో నివసిస్తున్న, ప్రసాద్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎర్రారపు ప్రసాద్ ఈ సమాచారాన్ని సేవా సంఘం అధ్యక్షుడికి తెలియజేయడంతో, సేవా సంఘం అధ్యక్షులు వెంటనే స్పందించి, సంస్థ తరపునుంచి 15 రకాల నిత్యవసర వస్తువులతో పాటు, సేవా సంఘంలో సభ్యులు, నెలిమర్ల డిప్యూటీ తహసిల్దార్(ఎలక్షన్) గా పనిచేస్తున్న వివిఆర్ జగన్నాథరావు గారి సహకారంతో, చీర, దుప్పటి, తువ్వాలును సంఘం గౌరవ అధ్యక్షులు- త్యాడ వేణుగోపాలం గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ యువత శ్రీను, మనికంఠ, భానుప్రసాద్, ఎర్నాయుడు, రవి తదితరులు పాల్గొనడం జరిగింది.



## శివ ప్రకాష్ కు అక్కుమహంతి రాజా పలకరింపు - CM relief ఫండ్ కు దరఖా స్తు




తూర్పుగోదావరి శిష్ఠ కరణ సంక్షేమ సంఘం, దవిలేశ్వరం వాస్తవ్యులు, బ్రెయిన్ ఆపరేషన్ అయిన శ్రీ వీణమ్ శివ ప్రకాష్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులైన శ్రీ రాజా గారు తన జిల్లా పర్యటనలో భాగముగా జిల్లా అధ్యక్షులు శ్రీ పొట్నూరు శివ సూర్య ప్రశకాశ రావు, కార్యదర్శి శ్రీ రఘుపాత్రుని సాయిబాబు, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీ దీప్తిమహంతి ప్రకాష్, శ్రీ రవుతుల వీరభద్ర రావు, శ్రీ రవుతుల హనుమాన్ గారు, జిల్లా ట్రీజరర్ శ్రీ వేణుమ్ వెంకట రమణ గార్లతో కలసి సదరు పేషెంట్ ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకొనుట జరిగినది. దవిలేశ్వర సంఘ అధ్యక్షులు శ్రీ రవుతుల సత్తిబాబు, కార్యదర్శి శ్రీ విష్ణుమాహంతి రాంబాబు, శ్రీ వీణమ్ సూర్యం గార్లను పేషెంట్ యొక్క స్థితిగతులను, ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని అతని యొక్క హాస్పిటల్ డిశ్చార్జ్ ఫైల్ ను చూసిన పిదప తప్పక సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆపరేషన్ ఖర్చులకు తన వంతు సహాయము చేతునని తప్పక ఫండ్ వచ్చునని తెల్పిరి.

ఈ సమావేశం లో దవలేశ్వరం సభ్యులు విన్నకోట సత్తిబాబు, వీణమ్ రామలక్ష్మి, జమిలి తులసిదేవి మొదలగు వారు పాల్గొనిరి

- తూర్పుగోదావరి జిల్లా శిష్ఠ కరణ సంక్షేమ సంఘం, రాజమండ్రి.

# ఆలంబన క్షేత్రం

## భాసురి చే వైద్య ఖర్చుల కు సహాయం



బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్న దవళేశ్వరం వాస్తవ్యులు శ్రీ వీణం శివప్రకాష్ కు శ్రీ బాసూరి శ్రీనివాసరావు నాన్నగారు అయిన శ్రీ భాసురి వెంకటరావు (late) గారి పేరున పెట్టిన సేవా సంఘము ద్వారా ఈ పితృ మహాలయ పక్షం సందర్భంగా రు. 20,601.00 లు స్వయానా ధవళేశ్వరం వెళ్ళి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో తూర్పు గోదావరి జిల్లా అధ్యకులు శ్రీ పొట్నూరు శివప్రకాష్ (రవి) , ప్రధాన కార్యదర్శి శ్రీ రఘుపాత్రుని సాయిబాబా , రాష్ట్ర శిష్ట కరణ ప్రధాన కార్యదర్శి శ్రీ మానాపురం గౌరీశంకర్ మరియు దవళేశ్వరము శిష్టకరణ బంధువులు అందరు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. సదరు పేషెంట్ మరియు వారి కుటుంబ సభ్యులు సహాయం చేసిన దాతలందరికీ ధన్యవాదములు తెలియజేశారు. ఈ సేవా సంఘము తరపున సహాయం చేసిన ప్రతి దాతకు పేరు పేరున ధన్యవాదములు తెలియజేసారు.


## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg (Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

**సంప్రదించండి : 8074800939**


## మోహోర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



శృతి పట్నాయక్ (జననం: 18-12-1992, మరణం: 21-09-2020), శ్రీమతి కాంతిమహంతి సుధా పట్నాయక్ మరియు స్వ. కే. శ్రీనివాస్ పట్నాయక్ కుమార్తె.

శిష్టకరణ అసోసియేషన్, ఖరగ్‌పూర్ ఎగ్జిక్యూటివ్ బాడీ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీమతి కాంతిమహంతి సుధా పట్నాయక్ అనేక బ్లడ్ డోనేషన్ శిబిరాల్లో పాల్గొని, సేవా చైతన్యం చూపించారు. ఆమె ఖరగపూర్ వాలంటరీ బ్లడ్ డోనేషన్ ఆర్గనైజేషన్ (KVBDO) లో కోర్ కమిటీ సభ్యురాలు. ఖరగపూర్‌లో అన్ని బ్లడ్ డోనేషన్ శిబిరాలు KVBDO ఆధ్వర్యంలో మాత్రమే జరుగుతాయి. ఆమె ఖరగపూర్ రైల్వే వర్క్‌షాప్‌లో చీఫ్ ఆఫీస్ సూపర్‌టెండెంట్‌గా పని చేస్తున్నారు.

మోహోర్ ఫౌండేషన్ 3 సంవత్సరాల క్రితం స్థాపించబడింది. 3వ సంవత్సరం రక్తదాన శిబిరం మరియు అవయవ దాన భయానక శిబిరాన్ని శ్రీమతి కాంతిమహంతి సుధాపట్నాయక్ కుమార్తె ఏంజెల్ కె. శృతి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నారు. మోహోర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శ్రీమతి సుధా పట్నాయక్, ఆమె సహచరులు శ్రీమతి రింకు ఛటర్జీ మరియు ఇతరులతో కలిసి ఈ శిబిరాన్ని నిర్వహించారు.







మన శిష్టకరణం అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు కూడా కావడంతో, ఆమె ఆదివారం, 14-09-2025న ఖరగ్‌పూర్‌లో జరిగిన SKA AGM సందర్భంగా మోహోర్ ఫౌండేషన్ కార్యకర్తల అద్భుతమైన సాంస్కృతిక నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేసారు.

మోహోర్ ఫౌండేషన్ ఆవిష్కరణలపై అవగాహన కోసం మన SKA సంఘాన్ని ఆహ్వానించింది. ఖరగపూర్ నుండి SKA సభ్యులు మంత్రి బాలగంగాధర్ (జనరల్ సెక్రటరీ), బొద్దన నాగేశ్వర రావు (ప్రెసిడెంట్), సాహిని శేఖర్ పట్నాయక్ (ట్రెజరర్), శ్రీనివాస్ కంటి మహంతి, కృష్ణపాత్రుని గోవిందరాజు, ఎన్.ఎస్.ఆర్.బి. శర్మ, శ్రీమతి కే. స[illegible]త, జద్దుమహంతి ఉమామహేశ్వర్, దబ్బిరు వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోహోర్ ఫౌండేషన్ కార్యకర్తలకు మద్దతు ఇచ్చి, శ్రీమతి సుధా పట్నాయక్ మరియు ఫౌండేషన్ సహకారులను ప్రోత్సహించారు.

## రాజాం సంఘం చే 11వ రోజు కార్యక్రమం



రాజాం తెలగావీధిలో ఒక పేద మహిళ కళావతి గారి 11వ రోజు కార్యక్రమం జరిగింది. దాతల సహకారంతో కార్యక్రమంకి 70మందికి భోజనాలు, సప్ప్లయర్స్ సామానులు, 5 మూసివాయనాలు, పంతులు ఖర్చు. రాజాం సంఘం ఖర్చు చేసింది.

ఈ కార్యక్రమంకి శ్రీ పక్కి నాగేంద్రరావు, శ్రీ అమిటి శ్రీరాములు, శ్రీ పక్కి వాసు, శ్రీ ఎ. పి. శ్రీను హాజరు అయ్యారు.

ఈ కార్యక్రమంకి సహకరించిన దాతలు అందరికి ప్రత్యేక ధన్యవాదములు.

R. S. K. కార్యవర్గ సభ్యులు.

# సౌభ్రాతృత్వ పుట – ఎ.ఐ.ఎస్.కె.ఎ

## ఐస్కా శతాబ్ది ఉత్సవాలు 1925-2025 పై కమిటీలు

AISKA శతాబ్ది ఉత్సవాల నిర్వహణ కోసం క్రింద పేర్కొన్న విధంగా వివిధ కమిటీలను ఏర్పాటు చేయడానికి అఖిల భారత శిష్టకరణ సంఘం (AISKA) అధ్యక్షుడు డబ్బిరు వెంకట కృష్ణారావు శిష్టకరణం సంతోషంగా ఉన్నారు.

| ఐస్కా సెంటెనరీ సెలబ్రేషన్స్ బోర్డ్ | |
|---|---|
| చైర్మన్ | డి.వి. కృష్ణారావు శిష్టకరణం |
| ప్రధాన పోషకుడు | బెహరా భాస్కర్ రావు |
| బోర్డు సభ్యులు | డాక్టర్ చౌదరి ప్రసాద్<br>డి.వి. రమణ మూర్తి<br>U.J.M. రావు<br>డాక్టర్ ఆర్. భీమారావు<br>రాజ్ కుమారి పాత్రో<br>బర్లి విజయ్ కుమార్<br>డబ్బిరు భరత్ |

| గవర్నింగ్ బాడీ | |
|---|---|
| చైర్మన్ | డి.వి. కృష్ణారావు శిష్టకరణం |
| కన్వీనర్ | పోలుమహంతి ఉమా మహేశ్వరరావు |
| కో-కన్వీనర్లు | పోలాకి అప్పారావు<br>బెహరా రమేష్ చంద్ర పట్నాయక్<br>వాడాడ ఉమా మహేశ్వరరావు |

| గౌరవ సలహా కమిటీ | |
|---|---|
| ముఖ్య సలహాదారు | డి. సత్యమూర్తి (AP) |
| సలహాదారులు | పోలుమహంతి జగన్ మోహన్ రావు (ఏపీ)<br>మురళీ భగవాన్ (ఏపీ)<br>డబ్బిరు గోపాల్ పట్నాయక్<br>లక్ష్మీ రమణ మూర్తి (ఒడిస్సా) |

| సలహా కమిటీ |
|---|
| సింహగిరి పట్నాయక్, విశాఖపట్నం |
| రఘుపాత్రుని శర్మ, శ్రీకాకుళం |
| బి.ఆర్.ఎం. పాత్రో, విశాఖపట్నం |
| డబ్బిరు కృష్ణ కుమార్, నాగ్‌పూర్ |
| డబ్బిరు భరత్, న్యూఢిల్లీ |
| **ప్రత్యేక ఆహ్వానితులు** |
| బెహరా భాస్కరరావు, విశాఖపట్నం |
| U.J.M. రావు, విశాఖపట్నం |
| G.S. పట్నాయక్, ఛత్తీస్‌గఢ్ |
| ఎస్.వి. రావు, హైదరాబాద్ |
| జయబాబు, పార్వతీపురం |
| బార్లి విజయ్ కుమార్, హైదరాబాద్ |
| పి.వి. రావు, హైదరాబాద్ |

| ఎగ్జిక్యూటివ్ కమిటీ |
|---|
| మహేష్ పట్నాయక్, రాయగడ |
| ఎం.పి. గౌరీశ్వరరావు, విజయనగరం |
| రామ్‌జీ పట్నాయక్, బెంగళూరు |
| ఆదివిష్ణు వందన, చెన్నై |
| బలివాడ సుజాత, ఎం.పి. |
| శ్రీనివాసరావు, నాగ్‌పూర్ |
| దసిమహంతి సుధీర్, హర్యానా |
| డబ్బిరు ప్రభాకర్, న్యూఢిల్లీ |
| కె. మురళీధర్, తెలంగాణ |
| కంటిమహంతి శ్రీనివాస్, పశ్చిమ బెంగాల్ |
| కృష్ణ మూర్తి, అస్సాం |
| వెంకుమహంతి మోహన్ రావు, యు.పి. |

| వర్కింగ్ కమిటీ |
|---|
| బర్లి విజయ్ కుమార్, హైదరాబాద్ |
| రాజకుమారి పాత్రో, భిలాయ్ |
| డబ్బిరు భరత్ కుమార్, న్యూఢిల్లీ |
| డాక్టర్ సదాశివుని బాబు రావు, విశాఖపట్నం |
| మండవకురిటి గోపాల్ రావు, జట్ని |
| రమేష్, నాగ్‌పూర్ |
| డబ్బిరు శ్రీనివాసరావు, శ్రీకాకుళం |
| గొడబ ప్రభాకర్ దాస్, విశాఖపట్నం |
| రేగా సురేష్, విజయనగరం |
| శేఖరమంత్రి నరహరి నాథ్, హైదరాబాద్ |
| రఘుపాత్రుని సాయిబాబా, రాజమహేంద్రవరం |
| బలివాడ శివ కుమార్ పట్నాయక్, విజయవాడ |
| కూరాడ పావని, విశాఖపట్నం |
| డొంకాడ చక్రపాణి, హైదరాబాద్ |
| ఎం. సంధ్య, రాయ్‌పూర్ |
| లంబూరు శ్రీనివాసరావు, భిలాయ్ |
| డి.హరి కుమార్, గాజువాక |
| బెహరా నాగభూషణరావు, విజయనగరం |

| ఫైనాన్స్ కమిటీ |
|---|
| డాక్టర్ రఘుపాత్రుని భీమారావు, భువనేశ్వర్ |
| డి. నరేష్ పట్నాయక్, హైదరాబాద్ |
| కంటిమహంతి కిరణ్, హైదరాబాద్ |
| మంత్రి గంగాధర్, ఖరగ్‌పూర్ |
| జగ్గుమంత్రి సునీల్ కుమార్, విశాఖపట్నం |
| దసిమంతరావు పద్మజ, హర్యానా |

| ఆర్గనైజింగ్ కమిటీ |
|---|
| డాక్టర్ ఆర్. శేషగిరిరావు, హైదరాబాద్ |
| యు.ప్రవతీశ్వరరావు, హైదరాబాద్ |
| ఎ. సత్యలక్ష్మి, హైదరాబాద్ |
| కుప్పిలి కీర్తి పట్నాయక్, విశాఖపట్నం |
| ములగ శంకర్ పట్నాయక్, హైదరాబాద్ |

| రిసెప్షన్ కమిటీ |
|---|
| పోలాకి తిరుపతిరావు, హైదరాబాద్ |
| గోపిరత్నం, హైదరాబాద్ |
| ఎం. మాధురి, హైదరాబాద్ |

| వివాహ కమిటీ |
|---|
| బలివాడ హరిబాబు, విశాఖపట్నం |
| డబ్బిరు పార్థసారధి, హైదరాబాద్ |
| అనురాధ, ఖరగ్‌పూర్ |

| సావనీర్ కమిటీ |
|---|
| డాక్టర్ చౌదరి ప్రసాద్, బెంగళూరు |
| డి.వి. రమణ మూర్తి, హైదరాబాద్ |
| డి.సత్యమూర్తి, విజయనగరం |

| డేటా రీసెర్చ్ అండ్ అక్విజిషన్ కమిటీ |
|---|
| సదాశివుని కృష్ణ, ఎస్.పేట |
| మంత్రి నరసింహారావు, హైదరాబాద్ |
| బలివాడ మల్లేశ్వరరావు, శ్రీకాకుళం |
| నందిగాం శ్రీనివాసరావు, హిరమండలం |
| బలివాడ రామచంద్రరావు, శ్రీకాకుళం |
| సదాశివుని లక్ష్మణరావు, విశాఖపట్నం |

| మెరిటోరియస్ స్టూడెంట్స్ స్కాలర్‌షిప్ కమిటీ |
|---|
| రాజ్ కుమారి పాత్రో, రాయ్‌పూర్ |
| ఆర్తీ పట్నాయక్, న్యూఢిల్లీ |
| బెహరా నాగభూషణం పట్నాయక్, VZM |
| మండవకురిటి గోపాల్ రావు, జట్ని |
| పోలాకి తిరుపతిరావు, హైదరాబాద్ |

# సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ

## TSSKA పిక్నిక్ ఆహ్వానం మరియు వివాహ పరిచయ వేదిక జాబితా కోసం ఫార్మాట్

**తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంఘం :: హైదరాబాద్**

రిజి. నం: 214/2015]

[మునుపటి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంఘం

[రిజి. నం: 88/1965]

Cell & WhatsApp: 7995161283, Email: tsskahyda@gmail.com

**పిక్నిక్ ఆహ్వానం**

తేదీ: 11.09.2025

ప్రియమైన బంధువులకు,

మన శిష్టకరణాల వార్షిక పిక్నిక్‌కు మీరు మీ కుటుంబ సభ్యులు, బంధువులతో సహా విచ్చేసి పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నాము.

**పిక్నిక్ తేదీ:** 26.10.2025 (ఆదివారం), ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు

**పిక్నిక్ ప్రదేశం:** మెల్కోట్ పార్క్, విట్టలవాడి / నారాయణగూడ, హైదరాబాద్.

**అరేంజ్‌మెంట్స్:** ఉదయం అల్పాహారం, టీ/కాఫీ, భోజనం, సాయంత్రం టీ/కాఫీ.

**కార్యక్రమం:** సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రముఖుల ఉపన్యాసాలు

సలహాలు మరియు ఇతర వినోదాత్మక కార్యక్రమాలు.

ఈ సందర్భంగా **32వ వధూవరుల పరిచయ వేదిక పుస్తకాన్ని** పంపిణీ చేయబడును. అందువల్ల వధువు / వరుడు వివరాలు ఉన్న తల్లిదండ్రులు లేదా గార్డియన్లు క్రింది ప్రొఫార్మా ప్రకారం వివరాలను పైన ఇచ్చిన WhatsApp నంబరు లేదా Email ద్వారా పంపవలసిందిగా కోరుచున్నాము.

పేరు 2) ఇంటి పేరు 3) జననతేదీ 4) జనన సమయం 5) జనన స్థలం 6) నక్షత్రం & పదం 7) రాశి 8) గోత్రం 9) ఎత్తు 10) వర్ణం 11) అర్హతలు 12) ఉద్యోగం 13) ఉద్యోగ స్థలం 14) జీతం / ప్యాకేజ్ 15) తండ్రి / గార్డియన్ పేరు 16) ఉద్యోగం 17) స్థలం 18) తల్లి పేరు 19) మాతామహుల ఇంటి పేరు 20) సంప్రదించు వ్యక్తి పేరు 21) ఫోన్ నంబరు 22) నివాస చిరునామా

**సాదరంగా,**

భవదీయులు,

దస్కతు/- (ఎల్.డి. ప్రసాదరావు), అధ్యక్షులు – Cell: 9490777677

దస్కతు/- (ఎస్. త్రినాథ స్వామి), ప్రధాన కార్యదర్శి – Cell: 7995161283

## జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీ శ్రీనివాస్ జన్నుమహంతి



ది భారతీయ జవాన్ కిసాన్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయనుంది. శ్రీ శ్రీనివాస్ జన్నుమహంతి అభ్యర్థిగా ప్రకటించింది. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లోభారతీయ జవాన్ కిసాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గండి సురేంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ కోఆర్డినేటర్ ఎస్ మోహన్ రావు పాల్గొని మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారతీయ జవాన్ కిసాన్ పార్టీ అభ్యర్థిగా శ్రీనివాస్ గా నిలబెడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ అధికారప్రతినిధి రావర్తి వెంకట గోపాలరావు, మధుసూదన్ రాజు, నిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్

## నరసన్నపేట మండల శిష్టకరణ సంఘం అసోసియేషన్ సభ్యుల ఎన్నిక

నరసన్నపేట మండల శిష్టకరణ సంఘం అసోసియేషన్ ఎన్నిక నరసన్నపేటలోని శిష్టకరణ సంఘభవనంలో ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికలలో సదాశివుని రాంబాబు అధ్యక్షులుగా, ఎం.వి.జె. మోహన్ రావు అసోసియేట్ ప్రెసిడెంట్ గా, రఘుపాత్రుని శ్రీధర్, ఏపీవి రమణ మూర్తి ఉపాధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు.



## ఆంధ్ర విశ్వవిద్యాలయం క్యాంపస్ లో సీటు ఇప్పించినందుకు ధన్యవాదాలు

శ్రీకాకుళం జిల్లా ఉర్లాం గ్రామస్థుడినైన చౌదరి శ్రీకాంత్ అనే నేను, మా అమ్మాయి ఆంధ్రా విశ్వ విద్యాలయం క్యాంపస్ లో ఇంజనీరింగ్ విద్య చదవాలని తన చిరకాలపు కోరిక మేరకు, మన ఆంధ్రరాష్ట్ర శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ అక్కుమహంతి రాజా గారిని సంప్రదించటం జరిగింది. అతను వెనువెంటనే ఆంధ్ర రాష్ట్రశిష్టి కరణ సంఘం కోశాధికారి ఐన బెహరా రాధ కుమారి ని సంప్రదించి, పరిస్థితిని వివరించారు.

రాధా కుమారి, ఆమె యొక్క పలుకుబడిని ఉపయోగించి వారం రోజులు శ్రమించి, ఆంధ్రా విశ్వవిద్యాలయం క్యాంపస్ లో సీటు ఇప్పించారు. హాస్టల్ విషయం లో కూడా రాధా సహాయం మరువలేనిది. ఇంతటి పెద్ద సహాయం చేసిన అక్కుమహంతి రాజా మరియు బెహరా రాధ కుమారి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసుకుంటున్నాను.

ఇట్లు,

చౌదరి శ్రీకాంత్, ఉర్లాం గ్రామం, శ్రీకాకుళం జిల్లా

# సౌభ్రాతృత్వ పుట – పశ్చిమ బెంగాల్

## అంగరంగ వైభవంగా ఖరగపూర్ గణపతి నవరాత్రి పూజలు

ఖరగపూర్ లక్ష్మీ గణపతి ఆలయంలో 28-08-2025 గణపతి నవరాత్రి పూజలు అంగరంగ వైభవంగా శిష్టకరణాలు సంబరాలు జరుపుకున్నారు. గణపతి నవరాత్రి కమిటీ లో సెక్రటరీ గా డబ్బీరు వసంత్ కుమార్, ప్రెసిడెంట్ గా బొద్దాన నాగేశ్వరరావు, ట్రెజర్ గా జద్దుమహంతి ఉమామహేశ్వర, అసిస్టెంట్ ట్రెజర్ గా మునగవలస రామకృష్ణ, చైర్మన్ గా మంత్రి సుభాష్ శేఖర్, మంత్రి మల్లీశ్వరి, తొలి రోజు పూజా ఆరంభం అన్నాజీ పంతులుగారి పౌరోహిత్యం తో, నవరాత్రి సంభారాలు భక్తి శ్రద్ధల తో జరుపుకొనినారు. ముగింపు కార్యక్రమములు కూడా 05-09-2025 శుక్రవారం నాడు అన్నప్రసాద వితరణ తో పూర్ణాహుతి గణపతి హోమము తో జరుపుకొనినారు.

శిష్టకరణ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మంత్రి బాలగంగాధర్, ప్రెసిడెంట్ బొద్దాన నాగేశ్వర రావు, ట్రెజరర్ సాహిని శేఖరపట్నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణపాత్రుని గోవిందరాజు, వైస్ ప్రెసిడెన్ట్ శ్రీనివాస్ కంటిమహంతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉరిటి తారకా పట్నాయక్, దశమంతరావు వెంకటరావు, చంద్రమహంతి రవీంద్ర పట్నాయక్, కౌన్సిలర్ చౌదరి విష్ణు ప్రసాద్, తదితరులు, మరియూ ఖరగపూర్ శిష్టకరణాలు, విశాఖ పట్నం సుజాతా నగర్లో నివసిస్తున్న ఆలయ అభివృద్ధి కి నాంది పలికిన శ్రీ దశమంతరావు నరసింగ స్వామి విరాళాములు ఇచ్చి నవరాత్రి సంబరాలు శుభప్రద్ధంగా జరుపుటకు సహకరించారు. వారితో పాటు ఎందరో విరాళాములు ఇచ్చిన్నారు.

వారందరికి కమిటీ వారు ధన్యవాదములు తెలిపినారు.

*- మంత్రి బాలగంగాధర్*
*పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కరెస్పాండంట్*



## ఖరగపూర్ కు విచ్చేసిన శ్రీ డబ్బీరు కృష్ణారావు

07-09-2025 ఆదివారం శ్రీ డబ్బీరు కృష్ణారావు వారి సతీమణి కోల్ కతా వెళుతూ ఖరగపూర్ లో 14-09-2025 న యాన్యువల్ జనరల్ బాడీ ఎలక్షన్స్ జరుగనున్న తరుణం లో శిష్టకరణ సమాజం యాడ్ హాక్ కమిటీ వారితో సంప్రదించి 1925-2025 శత సంవత్సర అఖిలభారత శిష్టకరణ ఉత్సవాల కి ఖరగపూర్ కుటుంబాలు ఆర్ధికంగాను, క్రియాశీలకంగాను పాల్గొనాలని కోరినారు. శ్రీ డబ్బీరు కృష్ణా రావు అల్ ఇండియా శిష్ట కరణ అసోసియేషన్ కి అధ్యక్షులుగా తను చేసిన కార్యక్రమాలుసేవలు రానున్న 100 సంవత్సరాల వేడుకలు సోవినార్ వివరాలు వివరించినారు.

కొత్తగా AGM జరుపుకోనున్న యువత కు అల్ ఇండియా శిష్టకరణ అసోసియేషన్ తరపున ఆయన 10001/- పదివేల ఒక రూపాయ చెక్ రూపములో యాడ్ హాక్ కమిటీ వారికి AGM జరుపుకొనుటకు అందజేసినారు.

మరియు ఖరాగపూర్లో శిష్టకరణ అసోసియేషన్ 2012 తరువాత నుండి AGM చేయలేని దుస్థితి కల్పించిన వారిని నిందించకుండా, సామరస్యంగా ప్రజాస్వామ్య బద్ధంగా జరిపించాలని యాడ్ హాక్ కమిటీ వారిని కోరినారు.

దశమంతరావు అనురాధగారు వారి భర్త DSK మహంతిగారు కూడా మంత్రి బాలగంగాధర్ వారి ఇంటికి వచ్చి, AGM కి వస్తామని శ్రీ డబ్బీరు కృష్ణా రావు సమక్షములో మాట ఇచ్చినారు.

తదుపరి మధ్యాహ్నం భోజనానంతరం శ్రీ డబ్బీరు కృష్ణా రావు వారి సతీమణి కోల్ కతా ప్రయాణమై వెళ్లినారు.

వారి సూచనలమేరకు 14-09-2925 ప్రజాస్వామ్య బద్ధంగా శిష్టకరణ సంఘం కార్యవర్గం ఎన్నికలలో నెగ్గి, యవత ముందుకు వచ్చి, బిజీ బిజీ గా నూతన కార్యవర్గం సేవాకార్యక్రమాలతో తనమునకలయ్యి, ఐక్యమత్యంతో ముందుకు అడుగులు వేయుచుండుట గమనారహము.

*- మంత్రి బాలగంగాధర్*
*పశ్చిమ బెంగాల్ రాష్ట్ర లేఖ కరెస్పాండంట్*



## ఖరగ్పూర్ శిష్టకరణం అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం విజయవంతం

14-09-2025 ఆదివారం ఖరగ్ పూర్ లో కార్యనిర్వాహక బృంద సభ్యులను వార్షిక సర్వసభ్య సమావేశంలో వేదికపై గౌరవించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. చాలా కాలం తర్వాత కార్యనిర్వాహక బృంద సభ్యుల ఎన్నికలు భారత ప్రజాస్వామ్య విధానంలో జరిగాయి.

AISKA ఉపాధ్యక్షుడు మరియు SKA AP రాష్ట్ర అధ్యక్షుడు, శ్రీ పొలుమహంతి ఉమామహేశ్వరరావు, నిష్క ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ D నరేష్ పట్నాయక్, AISKA ఉపాధ్యక్షులు మరియు లేఖ సభ్యులు శ్రీ మంత్రి నరసింహరావు, శ్రీ డొంకాడ చక్రపాణి, లేఖ స్థాపకులు శ్రీ శేఖరమంత్రి నరహరినాథ్, ఏజిఎంలో హాజరైనారు.

వారు 2025 లేఖ వార్షిక పురస్కారాల గురుంచి ప్రస్తుతించారు. తర్వాత నరేష్ పట్నాయక్ ఆర్థిక సమితి కార్యకలాపాలను మరియు సెంటెనరీ 1925-2025 కోసం నిధులు సేకరించే ప్రయత్నాన్ని వివరించారు. తదనంతరం, శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వరరావు సమావేశాన్ని ముగిస్తూ, AISKA AGM ప్రక్రియను ఆమోదించిందని మరియు ఎన్నికైన ఆఫీస్-బేరర్ల జాబితాను అంగీకరిస్తుందని అన్నారు.

మంత్రి బాలగంగాధర్, జనరల్ సెక్రటరీ, హౌస్‌ను SKA/కేజీపీ యొక్క బైలాప్స్, హౌస్‌లో తీసిన నిర్ణయాలు, సెంటెనరీ 1925-2025 లో పాల్గొనే విషయం, లేఖ వార్షిక పురస్కారాలు మరియు అన్ని SKA కుటుంబాలు ఐక్యంగా ఉండాల్సిన అవసరం గురించి మాట్లాడారు.





# సౌభ్రాతృత్వ పుట – కలం స్నేహితులు

## సాహితీ సేవ లో శిష్టకరణాలు


1) ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం లో తెలుగులో నానీల కవిత్వం-పరిశీలన అంశంపై ప్రసంగిస్తున్న శేఖరమంత్రి ప్రభాకర్, 1-9-2025.




2) విశాఖపట్నం కు చెందిన శిష్టకరణం ప్రముఖులు, బాల రంజని సాహితీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, కవి అయిన శ్రీ పొట్నూరు సింహాచలం లయన్ శివాజీ పట్నాయక్ గారు వివిధ సాహితీ సంస్థలు కుసుమ ధర్మన్న కళాపీఠం, రామదాసు సాహితీ కళా సేవా సంస్థ మరియు చివటం సంగీత సాహిత్య కళా వేదిక తదితర ప్రముఖ సంస్థలు నిర్వహిస్తున్న కవితల పోటీ లలో ప్రశంసా పూర్వక కవితలు రాసి ఉత్తమ కవిగా ప్రశంసాపత్రాలను నిరంతరం అందుకుంటున్నారు. వీరికి అభినందనలు.




## నవలా పరిచయం---- కీ . శే . బలివాడ కాంతారావు నవల




నవలలు చాలా ఉన్నాయి. కళ్ళకు కట్టినట్లు చిత్రించిన నవలలు కొన్నే ఉంటాయి. వీటిలో ఎన్నదగినవి మరికొన్నే ఉంటాయి. సరిగ్గా ఈ కోవకే చెందిన నవల “దగా పడిన తమ్ముడు”. కీ . శే బలివాడ కాంతారావు గారు ఈ నవల 1961లో రాశారు. కథాకాలం మాత్రం 1943-50 నాటిది. కళింగాంధ్ర జిల్లా ఐన శ్రీకాకుళం లో ఓ గ్రామానికి చెందిన కన్నీటిపూరిత విషాదాంత నవల ఇది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం మారిన పరిస్థితుల్లో దిగువ మధ్యతరగతి కి చెందిన ప్రజలు ఎదుర్కొన్న కడగండ్లు ఇబ్బందులే ఈ నవల కథాంశం. ఆనాటి పేద బ్రతుకుల జీవితాలు ఎంత దుర్భరమో వివరంగా చెబుతుంది నవల. ఒకప్పుడు బాగా బతికిన పుల్లయ్య నీల దంపతులు మారిన పరిస్థితులకు తలొగ్గి, పల్లె నుంచి పట్నం మారినా తినడానికి లేక అర కొర సంపాదనతో ఆకలి తీరక, ఎంత నీతిగా ఉందామన్నా సాధ్యంకాక, తప్పుతోవలో వెళ్ళి శిక్ష అనుభవించక తప్పని దీనాతిదీనమైన పుల్లయ్య నీల ల ముగియని విషాద గాథ చదువరులను కట్టిపడేస్తుంది.


అద్భుతమైన వర్ణనలతో, అవసరమైన నీతి వాక్యాల సందేశాలతో అదో లోకంలోకి తీసికెళుతుంది. ఈ దగా పడిన తమ్ముడు నవల. ఆ కాలంలో జీవితంలో ఇలాంటి దగా పడిన తమ్ముళ్ళు ఎందరో ఉన్నారు. జీవన భారం మోయలేని జనులు. ప్రస్తుతం మనం ఈ నవల చదవడం చాలా అవసరం. 1940వ దశాబ్దంనాటి గ్రామీణ జీవితం మనకి కనిపిస్తుంది. రచయిత శ్రీకాకుళం జిల్లాలో ఓ పల్లెటూరుకి చెందిన వారవడంతో ఆ యాస తోనే నవలంతా ఉంటుంది.

బలివాడ కాంతారావు ఏది రాసినా, కథైనా, నవలైనా మనసుకు హత్తుకుపోతుంది. అందుకే ఈయన రచనలు చదివే పాఠకులు అధిక సంఖ్యలో ఉండేవారు. వందేళ్ళ తెలుగు నవల లలో ఎంపిక చేసిన 25 అత్యుత్తమ నవల లలో దగా పడిన తమ్ముడు నవలకి స్థానం దక్కిందంటే బలివాడ కాంతారావు గారి రచనా స్థాయి ఏమిటో మనకు అర్థమవుతుంది. అత్యంత సహజమైన కథాంశంతో, సజీవమైన పాత్రలతో చిత్రించిన ఒక గొప్ప నవల దగా పడిన తమ్ముడు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారి ప్రచురణ ఈ నవల. దొరికితే విడువకుండా చదవ వలసిన అపూర్వ నవలా రచన ఇది.


## చిత్ర కవితలు – ఆగష్టు 2025

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. 2025 మార్చి నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*
*అడ్మిన్స్ బృందం, కలం స్నేహితులు కళావేదిక*









# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

Vivaha Vedika is a new initiative from Lekha. Being a sensitive subject, we are wary of the pitfalls in managing the function of match-making. We are, therefore, starting with just a handful of prospective brides and grooms. Please excuse us for any errors, omissions or misrepresentations. This will be an evolving initiative, and we will improve as the time goes by.

## Prospective Brides & Grooms



| | |
|---|---|
| పేరు | అనుష్క |
| ఇంటిపేరు | మానాపురం |
| తండ్రి పేరు | ఎం. కన్నారావు |
